TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 108 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.12.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# ఢిల్లీ పేలుళ్ల కేసు ఎన్ఐఏ దర్యాప్తు




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లపై సమగ్ర దర్యాప్తును మంగళవారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేపట్టింది. మరోవైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే రెండుసార్లు ఉన్నతస్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని కోణాల్లో నుంచి దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఈ దారుణానికి బాధ్యులైన వారిని, కుట్ర పన్నిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనలో మృతుల సంఖ్య 13కు చేరుకుంది. బాధితులకు రూ. 10లక్షల నష్టపరిహారాన్ని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రకటించారు. పేలుడు సంభవించిన కారులోని వ్యక్తిని పుల్వామా నివాసి డాక్టర్ ఉమర్‌గా భావిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు హిందూ పత్రికకు తెలిపాయి. ఢిల్లీ పోలీసులు ఉపా కింద, పేలుళ్ల చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

అదుపులో ముగ్గురు వైద్యులు క్యాంపస్‌లో ఉంటూనే అద్దెకు గదులు

ఢిల్లీ పేలుళ్ల ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఫరీదాబాద్ అల్ ఫలా%ఎ% యూనివర్సిటీ నుంచి మరో ముగ్గురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ముజామ్మిల్ షకీల్, ఉమర్ మహ్మద్, షాహీన్ షాహిద్‌లుగా గుర్తించారు. వీరిలో షాహిన్ లక్నోకు చెందిన వ్యక్తి కాగా మిగిలిన ఇద్దరు కాశ్మీర్‌కు చెందినవారు. వీరు ముగ్గురు కూడా ఫరీదాబాద్ ఆస్పత్రిలోనే పని చేస్తున్నారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. పైగా యూనివర్సిటీ కమ్ ఆస్పత్రి అయిన ఆ సెంటర్‌లో వీరు సీనియర్ డాక్టర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఫరీదాబాద్‌లో 2900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న కేసులో ముజామ్మిల్ పేరు బయటకు వచ్చింది. ఫరీదాబాద్‌లో ముజామ్మిల్ అద్దెకు తీసుకున్న రెండు గదుల నుంచి వీటిని స్వాధీనం చేసుకున్నారు. నిజానికి ముజామ్మిల్ యూనివర్సిటీ క్యాంపస్‌లోనే ఉంటున్నా ఈ గదులను అద్దెకు తీసుకున్నాడు. పైగా ముజామ్మిల్ సహచరునికి చెందిన కారు నుంచి రైఫిల్స్, మందుగుండు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. జైషే మహ్మద్ మహిళా విభాగానికి భారత్‌లో ఒక బ్రాంచిని ఏర్పాటు చేసే బాధ్యతను షాహిన్‌కు అప్పగించినట్టు తెలుస్తోంది.

ఎర్రకోట మెట్రోస్టేషన్ మూసివేత

ఎర్రకోట మెట్రోస్టేషన్‌ను బుధవారం కూడా మూసివేస్తున్నట్టు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. పేలుళ్ల నేపథ్యంలో భారత్-నేపాల్ సరిహద్దు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

మూడు రోజులుగా అజ్ఞాతం

ఢిల్లీ ఆత్మాహుతి దాడి అనుమానితుడుగా భావిస్తున్న డాక్టర్ ఉమర్ ఈ ఘటనకు ముందు మూడు రోజులుగా తన ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకుని అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తోంది. పేలుడు జరిగిన ఐ 20 కారును చివరిగా కొనుగోలు చేసిన వ్యక్తి కూడా తనే అని అనుమానిస్తున్నారు. ఈ కారు ఉమర్ చేతికి రావడానికి ముందుగా అనేక చేతులు మారింది. ఈ ఘటనలో ఉపయోగించిన పేలుడు పదార్థాలు ఏమిటనేది తెలుసుకోవడానికి ఫోరెన్సిక్ నివేదిక కోసం వేచి ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫరీదాబాద్‌లో పెద్దమొత్తంలో దొరికిన పేలుడు పదార్థాలకు, ఢిల్లీలో పేలుడుకు సంబంధం ఉందని భావిస్తున్నట్టు పోలీసు వర్గాలు తెలిపాయి.

పేలుడు పదార్థాల్లో ఏమున్నాయి?

ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లలో అమ్మోనియం నైట్రేట్, ఇంధన ఆయిల్, డిటొనేటర్లు వాడి ఉండొచ్చునని ప్రాథమిక నిర్ధారణలను బట్టి తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు.

రాష్ట్రపతి ఆరా

అంగోలా పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు గురించి ఆరా తీశారు' అని సంబంధిత వర్గాలు తెలిపాయి.

పెరిగిన మృతుల సంఖ్య

ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లలో మృతి చెందిన వారి సంఖ్య 13కు చేరింది. గాయపడిన మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఈ పేలుడు వెనుక ఉగ్రకుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎట్టి పరిస్థితుల్లోనూ వదలం..ప్రధాని మోడీ

ఢిల్లీ ఎర్రకోట వద్ద కారు పేలుడుకు కారకులైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని ప్రధాని మోడీ వెల్లడించారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకుని, కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

# అందె శ్రీకి హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఘన నివాళి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రముఖ కవి అందెశ్రీకి హైదరాబాద్ బుక్ ఫెయిర్ కమిటీ ఘన నివాళు లర్పించింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ విధమైన సాహితీ నేపథ్యం లేకుండానే తనలోని అపారమైన ప్రతిభతో అగ్రశ్రేణి కవుల్లో ఒకరిగా ఎదిగారని పేర్కొన్నారు. స్వరాష్ట్ర ఉద్యమానికి ఆయన రాసిన పాట లు ప్రేరణగా నిలిచాయని అన్నారు. తెలంగాణ గ్రామీణ జీవితం, యాస, సంస్కృతికి ఆయన రచనలు ప్రతీకలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీత రచన ద్వారా అందెశ్రీ చరిత్రలో నిలిచారన్నారు. ఆయన మృతి భవిష్యత్ తరానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ కార్యదర్శి వాసు, వైస్ ప్రెసిడెంట్ శోభన్, ట్రెజరర్ నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరయోధునికి కడసారి వీడ్కోలు




ఘట్‌కేసర్ :అమృత్ తెలంగాణ: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో పోలీసుల గౌరవ వందనం మధ్య అంతిమసంస్కారాలు నిర్వహించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనున్న స్మృతివనంలో నిర్వహించిన అంతిమ సంస్కారాలకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, సాహితీప్రియులు అక్షర యోధునికి కడసారి వీడ్కోలు పలికారు. అందెశ్రీ పాడెను ముఖ్యమంత్రి, పలువురు మోశారు. అందెశ్రీ గుండెపోటుతో సోమవారం మృతిచెందగా, ఆయన అంతిమ యాత్ర మంగళవారం లాలాపేట జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ మున్సిపాల్టీలోని ఎన్ఎస్‌పీ నగర్‌లో అందెశ్రీ నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటి వరకు సాగింది. అంబేద్కర్ కూడలి వద్ద రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఉన్న స్మృతి వనం వరకు అంతిమయాత్ర సాగింది. అందెశ్రీ సతీమణి మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ, కుమారుడు దత్తు దహనసంస్కారాలు నిర్వహించారు.

అందె శ్రీ పేరుతో స్మృతి వనం ఏర్పాటు : సీఎం రేవంత్‌రెడ్డి

ప్రముఖ కవి, రచయిత అందె శ్రీని కోల్పోవడం తెలంగాణకు తీరని నష్టమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందె శ్రీ అంత్యక్రియల్లో పాల్గొన్న అనంతరం సీఎం మాట్లాడారు. తన గళాన్ని, కలాన్ని తెలంగాణ సమాజానికే అంకితమిచ్చిన అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అందెశ్రీ పేరుతో స్మృతివనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ' పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందనీ, ఈ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఈ పాటను పాఠ్యాంశంలో చేర్చేందుకు మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే, ఆయన పాటల సంకలనం "నిప్పుల వాగు" ఒక భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా తెలంగాణ సమస్యలపై పోరాడే వారికి గైడ్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. 20వేల నిప్పుల వాగు పుస్తకాలను ముద్రించి తెలంగాణలోని ప్రతి లైబ్రరీలో అందుబాటులో ఉంచుతామన్నారు. ఆయన రచనలను పుస్తకరూపంలో తీసుకొచ్చి అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, అందెశ్రీ పేరు, స్ఫూర్తి శాశ్వతంగా ఉండేలా చూస్తామని తెలిపారు.

అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తినిచ్చిందనీ, ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. గద్దర్‌తో పాటు అందెశ్రీ తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్నిచ్చారన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గతేడాది కేంద్రానికి లేఖ రాశామన్నారు. ఈ ఏడాది కూడా మరోసారి లేఖ రాస్తామనీ, అందెశ్రీకి పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్‌రెడ్డి సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

అంత్యక్రియల్లో ప్రముఖులు

అందెశ్రీ అంతక్రియల్లో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు కె.కేశవరావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ ఎంపీ హనుమంతరావు, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరిగారి ప్రీతం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాధిక గుప్తా,

ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, విమలక్క, అశోక్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు పద్మజ, గద్దర్ కూతురు వెన్నెల, సాంస్కృతికశాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ రాజేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బండారు శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డున పడిన 'అన్నపూర్ణ'




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 2014 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో రూ.5కే భోజనం పేరిట అన్నపూర్ణ పథకాన్ని ప్రారంభించింది. జీహెచ్ఎంసీ సౌజన్యంతో హరేకృష్ణ ఫౌండేషన్ ఈ క్యాంటిన్లను నిర్వహిస్తోంది. ఇందుకు కావాల్సిన పూర్తి ఖర్చులను బల్దియానే భరిస్తున్నది. 50 సెంటర్లతో ప్రారంభమై పదేండ్ల కాలంలో 150కి పెరిగాయి. ప్రతి రోజు ఈ పథకం ద్వారా 30 నుంచి 35 వేల మంది భోజనం చేస్తున్నారు. రోజువారీ కూలీలు, వలస కార్మికులు, విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతున్నది. వీటి నిర్వహణను అటు జీహెచ్ఎంసీ గాని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫలితంగా సెంటర్ల కోసం ఏర్పాటు చేసిన కంటైనర్స్ పదేండ్ల కాలంలో పలు ప్రాంతాల్లో తుప్పుపట్టి చెడిపోయాయి. ఇటీవల వాటిని తొలగించిన అధికారులు కొత్తవి ఏర్పాటు చేయలేదు. దాంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపైనే వాటిని నిర్వహిస్తున్నారు. దాంతో భోజనం చేయడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో భోజనం క్వాలిటీ, క్వాంటిటీ కూడా తగ్గింది. 450 గ్రాముల రైస్, 150 గ్రాముల పప్పుసాంబార్, 100 గ్రాముల కూర, 15 గ్రాముల పచ్చడి అందించాలి. కాని నగరంలో మెనూ ఎక్కడా అమలు కావడం లేదు. 250 గ్రాముల నుంచి 300 గ్రాముల అన్నం, నీళ్ల చారును మరిపించే పప్పు సాంబార్, ఉడికీ ఉడకని కూర, ఒక వాటర్ పాకెట్ అందిస్తున్నారు. నగరంలోని 150 సెంటర్లలో ఒకటీ అర తప్ప మెజార్టీ సెంటర్లలో పచ్చడి ఇవ్వడం లేదు.

పర్యవేక్షణ కరువు

ఈ పథకాన్ని సక్రమంగా అమలు జరిగేలా చూడిల్సిన జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. కొంత మంది అధికారులు వారికి వత్తాసు పలకడంతో నిర్వాహకులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి సెంటర్‌కు ఇంత మొత్తంలో భోజనాలు తయారు చేయాలని నిబంధన ఉంది. ఒక సెంటర్లో100 మంది కోసం వండిన బోజనాన్ని సెంటర్ రద్దీని భట్టి 150 మందికి సర్దుబాటు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ నుంచి మాత్రం 150 భోజనాలకు సరిపడా బిల్లును తీసుకుంటున్నారు. ప్రతి రోజు ఎన్ని క్వింటాళ్ల బియ్యం వండుతున్నారు. ఎన్ని భోజనాలు సరఫరా చేస్తున్నారనే విషయంపై జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ కరువైంది.

ఇందిరమ్మ క్యాంటీన్లుగా

అన్నపూర్ణ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లుగా పేరు మార్చింది. మధ్యాహ్న భోజనంతో పాటు రూ.5కే టిఫిన్ కూడా అందిస్తామని ప్రకటించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 29న మచ్చుకు మూడు సెంటర్లను ఆర్భాటంగా ఏర్పాటు చేసి చేతులు దులుపు కుంది. వీటి నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కంటెనర్లలో సీటింగ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అయితే అవి ఇంకా పూర్తి స్థాయిలో సిద్ధం కాలేదు. పంజాగుట్ట నిమ్స్‌తో పాటు కొన్ని చోట్ల కంటెయినర్స్ ఏర్పాటు చేసినా వాటిని స్థానిక రాజకీయాల కారణంగా ప్రారభించలేదని తెలుస్తోంది.

నాణ్యత తగ్గింది : శ్రీనివాస్, ఇమ్లిబన్ బస్టాండ్

మాది వరంగల్ జిల్లా. నాలుగేండ్ల క్రితం హైదరాబాద్ వచ్చి చిన్నా చితక పనులు చేసుకుంటూ ఫుట్‌పాత్ మీద ఉంటున్నాను. నెలలో ఎక్కువ రోజులు ఇదే భోజనం మా కడుపు నింపుతుంది. ఐతే రోజురోజుకు నాణ్యత తగ్గుతోంది. ఒక్కో సారి అన్నం కూడా ఉడకడం లేదు. గతంలో పెట్టినంత క్వాంటిటీ కూడా అందించడం లేదు.

వాసనలోనే తింటున్నాం : మహేందర్, అఫ్జల్‌గంజ్

అబ్జల్‌గంజ్ మురికి కాలువకు ఎదురుగా క్యాంటిన్ ఉంది. కాలువ నుంచి ముక్కుపుటాలు అదిరే వాసన వస్తుంది. అయినా తప్పడం లేదు. భోజనానికి ఒక్క వాటర్ ప్యాకెట్ మాత్రమే ఇస్తున్నారు. రెండు సార్లు చేతులు కడుక్కోవడం, తినడానికి నీళ్లు సరిపోవడం లేదు.

అరకొర సౌకర్యాలు..

రూ.5 భోజన కేంద్రాలు చాలా చోట్ల కంపు కొడుతున్నాయి. డస్ట్‌బిన్లు, మురికి కాలువలు, చెత్త కుప్పల పక్కనే ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భోజనం చేసిన తర్వాత పేపర్ ప్లేట్లను వేసేందుకు పాలిథిన్ కవర్‌ను ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ కవర్ సరిపోక చాలా సెంటర్లలో తిన్న ప్లేట్లను రోడ్డుపైన పడేస్తున్నారు. దాంతో వాటితో కుక్కలు ఇతర జంతువులుస్వైర విహారం చేయడంతో ఆ ప్రాంతమంతా చెత్తకుప్పను తలిపిస్తోంది.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన దార్శనికుడు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా









సుమోషన్ మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా





హాజరైన అధికారులు నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో ఆధునిక విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన దార్శనికుడు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మైనారిటీల విద్యా అభివృద్ధి, సంక్షేమం కోసం విశేష కృషి చేసిన ఆదర్శమూర్తి మౌలానా ఆజాద్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెంపు కోసం ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం విద్యార్థుల హాజరు శాతం, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పేద కుటుంబాల విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సహకారం స్వచ్ఛంద సంస్థల ద్వారా అందించేలా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడు మొహమ్మద్ అథర్ ఉల్లా మాట్లాడుతూ, చదువుతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమని, తల్లిదండ్రులు విద్యార్థుల చదువు పట్ల శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా విద్యా రంగంలో సాధించిన విజయాలు రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అనంతరం పలువురు కవులు, మీడియా ప్రతినిధులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, మైనార్టీ సంక్షేమ అధికారి ఖలీం, ఇతర అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి. ఉట్నూర్ ఐటిడిఏ పిఓ యువరాజు మర్మాట్







అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొలం గిరిజన ఆశ్రమ బాలురు పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చలికాలం నేపథ్యంలో కప్పుకోవడానికి సాలువలు, స్నానానికి వేడి నీళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఆర్వో ప్లాంట్ పనితీరును పరిశీలించారు.ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయం పెంచే దిశగా చర్యలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా






పంటను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంలో సాంకేతికతను చేరువ చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం గుడిహత్నూర్ మండలం సీతగొందిలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం 2025%-%26 (హైబ్రిడ్ కూరగాయల విస్తరణ పథకం), ఆయిల్ పామ్ సాగుపై రైతుల అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. కూరగాయాల నర్సరీని పరిశీలించిన అనంతరం కలెక్టర్, రైతులకు సంకరజాతి కూరగాయల నాట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి లాభదాయక పంటలు సాగుచేయాలని అన్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా బహుళ పంటల సాగు విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఇది వాతావరణ మార్పులు, పంట నష్టాల నుండి రక్షణ కల్పించడమే కాకుండా స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు, సంకరజాతి కూరగాయల విస్తరణ పథకాలు రైతులకు లాభదాయక అవకాశాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల అమలుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచే పంటలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ పంటలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, రైతులకు సబ్సిడీ అందుబాటులో ఉందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఈ పంటలకు ప్రభుత్వం నిరంతర ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, కొత్త సైన్స్ ప్రాజెక్టులను జిల్లాకు తీసుకురావడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి నర్సయ్య, అధికారులు, నర్సరీ యజమానులు, రైతులు, పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణం కోసం భూమిని విరాళంగా అందించిన ఆత్రం లేతు బాయి దంపతులను సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సాత్నాల మండలం దుబ్బగూడ గ్రామానికి చెందిన ఆత్రం లేతు బాయి భర్త జంగు, సామాజిక సేవా స్ఫూర్తితో, తన 3 ఎకరాల భూమి (సర్వే నం. 18/2/10)లోని ఒక ఎకరం భూమిని 10 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం కోసం స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంలో మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆత్రం లేతు బాయి దంపతులను శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి స్వచ్ఛంద సహకారాలు సమాజ అభ్యున్నతి కోసం గొప్ప ఉదాహరణలని, ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, తహసిల్దార్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ అర్బన్, రూరల్, మావల, ఇచ్చోడ మండలాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక వసతుల పనులపై ఆయన మొదటి దశ సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, LPG కనెక్షన్లు, ప్రహరీ గోడలు, పెండింగ్ పనులు, తరగతి గదుల మరమ్మత్తులు తదితర అంశాల పురోగతిని పాఠశాలల వారీగా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో సమగ్ర మౌలిక సదుపాయాలు ఉండటం విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెరుగుదలకు కీలకమని పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పనులకు నిధులు విడుదలైనందున వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏంఈఓలు, హెడ్ మాస్టర్లు, ఇంజనీరింగ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే నిర్ణీత గడువులో పూర్తవుతాయని తెలిపారు. పాఠశాలల లో మరుగుదొడ్లు, త్రాగునీరు, మిషన్ భగీరథ కనెక్షన్లు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, తరగతి గదుల మరమ్మత్తు వంటి ప్రాథమిక సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించి పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు. పనుల నాణ్యతపై కఠిన పర్యవేక్షణతోపాటు లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలకు సంబంధించిన పనుల రికార్డును నిరంతరం నవీకరించాలి అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఏంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, కోఆర్డినేటర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీటి వనరులపై పకడ్బందీగా గణన ప్రక్రియ





వనపర్తి :అమృత్ తెలంగాణ: జిల్లాలోని చిన్ననీటి వనరుల లెక్క తేల్చేందుకు నిర్వహించనున్న గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ తన ఛాంబర్ లో జిల్లాలో చిన్ననీటి వనరుల గణనపై సంబంధిత శాఖల జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల గణన ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్లలోపు విస్తీర్ణం ఉన్న జలవనరుల గణన మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని వెల్లడించారు. తహసీల్దార్, ఎంపీఎస్వో, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్‌వైజర్‌గా ఉంటారని, జీపీవో లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఏఈవోలు ఎన్యూమరేటర్లు గా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలో ఉన్న 228 రెవెన్యూ గ్రామాల్లో చిన్న నీటి వనరుల గణన కోసం 67 మంది ఏఈవోలు, 102 మంది జి పి ఓ లు, అవసరానికి తగ్గట్టుగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను కేటాయించాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా మండలాల స్థాయిలో త్వరతగతిన శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. పీపీటి ద్వారా ఎన్యూరేటర్లకు మొబైల్ అప్లికేషన్ జనన ప్రక్రియపై స్పష్టంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను గణన చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డిపిఓ తరుణ్ చక్రవర్తి, సిపిఓ రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ రాజశేఖర్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కల్గకుండా సోయా కొనుగోళ్ల కేంద్రాలు

కుభీర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు తము పండించిన సోయాలు పంటలు ప్రభుత్వం కొనుగోలు కృషి చేసి రైతులకు మద్దతు ధర 5325ధరను అందించేందుకు కృషి చేస్తానని వ్యవసాయ సహకార సంఘం చేర్మెన్,రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ రేకుల గంగ చరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని పల్సి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేందుకు నూతనంగా మరో సోయా కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన కళ్యాణ్ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని రైతు సోదరులకు ఇబ్బందులు రాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రల ద్వారా సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాడం జరిగిందని తెలిపారు. రైతులు వ్యవసాయ సహకార సంఘం సిబ్బందికి సహకరించి, రైతులకు అందించిన టోకెన్ల తేదీల ప్రకారం మార్కెట్కు తీసుకురావాలని కోరారు . అదేవిధంగా తమ పండించిన పంటలకు తేమ 12 శాతం కంటే అధికంగా ఉండకుండా చూడలని తెలిపారు. ఈకార్యక్రమంలో పి ఏ సీస్ చెర్మన్ గంగా చరణ్ మార్కెట్ కమిటీ చెర్మన్ కళ్యాణ్,తహసీల్దార్ శివరాజ్, మండల నాయకులు పురం శెట్టి రావి కుమార్, దత్తహరి పటేల్, శ్రీరాముల రాజేష్, రమేష్ కొట్టె హనుమల్లు,సహకార సంఘం కార్యదర్శి క్రాంతి కుమార్ రైతులు తదితరులు ఉన్నారు.

## వసతి గృహానికి చేరుకున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం పట్టణంలోని సాత్నాల వసతి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ కమిషన్ చైర్మన్ కు పూల మొక్క లను అందజేసి స్వాగతం పలికారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కలిసిన ఎమ్మెల్యే రామారావు పటేల్,

నిర్మల్ జిల్లా బైంసా నవంబర్ 11 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలో ఆర్ అండ్ బి పరిధిలో రోడ్ల నిర్మాణానికి హామ్ పథకం లో నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి మంగళవారం హైదరాబాద్ లో రోడు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలి ని కలిసి విన్నవించారు. హామ్ పథకంలో మూడు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మరో మూడు రోడ్లకు తక్షణ నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. వానల్ పాడ్ నుండి వంజర, సోనారి నుండి కుబీర్, మాలేగాం నుండి వర్ని రోడ్ల నిర్మాణాలకు నిధులు వెచ్చించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు.

## జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి. ఎంపీ ని కోరిన టీయూడబ్ల్యూజే నాయకులు.

జగిత్యాల: అమృత్ తెలంగాణ నవంబర్ 11:జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం అంద చేశారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ ని కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సౌకర్యాలు కల్పించాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో రాయితీతో కూడిన ప్రయాణానికి జర్నలిస్టులకు బస్సు పాసులు అందజేస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులను అందజేసేదని వాటిని గత 3 సంవత్సరాల క్రితం రద్దు చేశారన్నారు. వివిధ కారణాలతో రద్దుచేసిన జర్నలిస్టు రైల్వే పాసులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపీ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అరవింద్ రైల్వే పాసుల పునరుద్ధరణ విషయం రైల్వే మంత్రి, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ని కలిసిన వారిలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు రాజేందర్ రెడ్డి, ఆనంద్, వంశీకృష్ణ, చింత లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీటీసీ తో ప్రాణ హాని ఉందని మహిళా నిరసన

మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన మహిళా గత పన్నెండు సంవత్సరాలుగా గ్రామంలో వివోఏ గా విధులు నిర్వహిస్తుండగా ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా వ్యక్తి గత కక్షలతో సంవత్సరం క్రితం తనను సస్పెండ్ చేయించారని ,ఈవిషయం అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారుల విచారణలో భాగంగా తనకు మద్దతు తెలిపిన కుటుంబ సభ్యులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని అతడి వలన తనకు తన కుటుంబ సభ్యులకు ప్రాణ హాని ఉందని న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు

## మార్కండేయ ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు.




జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 11: పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో నూతన ఆలయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామివారి తీర్థ,ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.

## బైకును డి కొట్టిన లారీ

### అక్కడికక్కడే మృతి చెందిన ద్విచక్ర వాహన దారుడు



జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 11: జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట శివారులో బైక్ ను డీ కొట్టిన లారీ. అక్కడికక్కడే మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు మృతుడు అదే గ్రామానికి చెందిన రఘుపతి రెడ్డి గా గుర్తించిన స్థానికులు .కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



మృతుడు రఘుపతి రెడ్డి

## బాధిత కుటుంబానికి రైతు భీమా చెక్కును అందించిన మండలాధ్యక్షుడు




మల్లాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 11 మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామానికి చెందిన బోలె ఎర్రన్న అనే రైతు ఇటీవల మరణించాడు. ఎవరైనా రైతు మరణిస్తే తెలంగాణ ప్రభుత్వం వారి కుటుంబానికి ఆర్థిక భద్రత కింద రైతు భీమా పథకం కల్పిస్తుంది దానిలో భాగంగా ఎర్రన్న కుటుంబ సభ్యులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి , 5 లక్షల చెక్కును అందచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను ఆదుకోవడంలో ఎల్లవేళలా ముందుంటుందని కార్య కర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సైబర్ నేరాలు - ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 11: ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి వారి ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో సైబర్ నేరాలు -ఆర్థిక మోసాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఎంపిడివో రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎక్కువగా యువత సైబర్ నేరాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ అప్స్ వల్ల సైబర్ నేరాలకు గురవుతున్నారని, ముఖ్యంగా ఏపీకే ఫైల్స్ ని డౌన్లోడ్ చేయవద్దని సూచించారు. ఎస్సై రామచంద్రం మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అంటూ వచ్చే కాల్స్ కి బయపడవద్దని,యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులవున్నారని, ఎటువంటి లోన్ యాప్స్ లో లోన్ తీసుకుని జీవితాలను దుర్బరం చేసుకుంటున్నారని అన్నారు. మీకు సైబర్ మోసానికి గురి అయినట్లు తెలిసిన వెంటనే 1930 నెంబర్ కు కాల్ చెయ్యాలని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజరు శ్రవణ్ మాట్లాడుతూ ఫెక్ ప్రొఫైల్స్ పెట్టుకుని కొంతమంది తెలిసిన వాళ్ళలా మాట్లాడుతూ యూపీఐ ల ద్వారా డబ్బులు అడిగితే పంపవద్దని సైబర్ మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు వెనక్కి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,1930 నెంబర్ అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఎపిఎమ్ మమత మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఆన్లైన్ ప్లాట్ ఫామ్ ద్వారా డబ్బులు అడిగితే పంపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామకృష్ణ, ఎస్సై రామచంద్రం,తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజరు శ్రవణ్ , ఎపిఎమ్ సమతా, మాజీ సర్పంచ్ పిడుగు సందయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,కాంగ్రెస్ నాయకులు నగునూరి గంగాధర్, ప్రొఫెసర్ అర్చన, అసిస్టెంట్ ప్రొఫెసర్ రత్నాకర్,పంచాయతీ కార్యదర్శి నవీన్, కారోబార్ అశోక్,అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్,ప్రజలు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్ర సలహాదారు సుదర్శన్ రెడ్డి, నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా నాయకులు....



సుదర్శన్ రెడ్డి,ని మర్యాదపూర్వం కలిసిన ఉమ్మడి జిల్లా నాయకులు

నిర్మల్ జిల్లా నవంబర్ 11 అమృత్ తెలంగాణ నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,ని మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జి.విఠల్ రెడ్డి, బాపూరావు ,మాజీ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ లోక భూమా రెడ్డి, శ్యామ్ నాయక్, కలిసి అదిలాబాద్ ఉమ్మడి జిల్లా జిల్లా అభివృద్ధిపై మీ వంతు సహకారం అందించాలని సూచించడం జరిగింది



సుదర్శన్ రెడ్డికి మర్యాదపూర్వం కలిసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

## భైంసాలో మహిళలకు ఉచితంగా నేర్పిస్తున్న కుట్టు మిషను శిక్షణ కేంద్రాన్ని సందర్శన.....







కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా బైంసా నవంబర్ 11అమృత్ తెలంగాణ స్వామీ రామానంద తీర్థ గ్రామీణ సంస్థ మరియు శ్రీ షిరిడి సాయి సేవా సొసైటీ సహకారంతో మా అమ్మ నాన్న ఫౌండేషన్ పర్యవేక్షనలో భైంసా పట్టణంలో మహిళలకు నేర్పిస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్నిలి ఈరోజు యం ఆంజనేయులులి సందర్శించడం జరిగింది. అక్కడ నేర్చుకుంటున్న మహిళలతో మాట్లాడుతూ మీరు చక్కగా నేర్చుకొని ఇంకా ఇతర మహిళలకు కూడా మీరు ఉచితంగా నేర్పించాలని అదేవిధంగా ఈ సెంటర్ నిరంతరం కొనసాగుతుందని ఇది రెండవ బ్యాచ్లి అని మీకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడిన నాకు తెలియచేయాలని అదేవిధంగా సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని వారిని కోరడం జరిగింది. అన్ని సౌకర్యాలు కల్పించి నయాపైసా తీసుకోకుండా ఉచితంగా కుట్టుమిషన్ నేర్పిస్తున్నందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితక్యాన్సర్ చికిత్స శిబిరం.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 11: మెట్పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షతన మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో బసవతారక ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీఛార్జ్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో మెట్పల్లి పట్టణ గ్రామీణ ప్రజల కోసం ఉచిత క్యాన్సర్ శిబిరమును ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ ప్రారంభించారు. బసవతారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్ రవి శంకర్. Dr రేణుక . Dr ప్రవళిక . Dr హరీష్ రేడియోలోజిస్ట్. Dr లక్ష్మణ్ PRO మేనేజర్. Mrs బిందు పబ్లిక్ హెల్త్ మేనేజర్ Dr ప్రేరణ ఉచిత క్యాన్సర్ శిబిరం వచ్చిన చికిత్స చేశారు అనంతరం క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు చేయడం జరిగింది. ఈ శిబిరము చికిత్స చేసుకోవాలంటే ఒకరికి 10000 పైగా ఖర్చు అవుతుందని దీనిని ప్రజల సద్వినియోగ నిమిత్తం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే రోజువారిగా డయాబెటిక్ టెస్ట్ కార్యక్రమం జరుగుతుందని లయన్స్ క్లబ్ పేదల సేవా కార్యక్రమాల కోసం ఉన్నదని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఐఎంఏ పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగ సాగర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలో ముందుంటుందని ఉచిత కంటి వైద్య శిబిరం గుండె ఉచిత వైద్య శిబిరం అలాగే క్యాన్సర్ ఉచిత శిబిరాలు మరియు పలు సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు బియ్యము దుప్పట్లు అలాగే హాస్టల్లో వాటర్ ఫిల్టర్స్ ప్రభుత్వ స్కూల్లో వాటర్ ట్యాంకులు పంపిణీ చేయడం జరిగిందని చాలా మంచి కార్యక్రమాలు చేస్తుందని లయన్స్ క్లబ్ వారు మానవసేవయే మాధవ సేవ అనే భావనతో ముందడుగు వేస్తున్నారని వారిని మీ అందరి తరపున అభినందిస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, జెడ్ సి పోలీన్ శ్రీనివాన్ ఇల్లెందుల శ్రీనివాన్,పోహార్ తుకారాం,దొంతుల ఆంజనేయులు,డాక్టర్స్ సివిల్ హాస్పిటల్ సూపర్డెంట్ సాజిద్, అమరేశ్వర్, డాక్టర్ ఆనంద్ బాబు, గడ్డం రమేష్, కిరణ్,జాకబ్, లైన్స్ క్లబ్ సభ్యులు బాన నర్సింగారావు,గంగుల పండిత్,ముద్దం ప్రసాద్, జగదీశ్వర్,రఘుపతి, మృత్యుంజయ వెంకటేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి ప్రాణం ఖరీదు.

### మద్యం మత్తులో ప్రమాదం చేసి మహిళ మరణానికి కారణం అయిన వ్యక్తి అరెస్టు నిందితుడి అరెస్టు రిమాండ్ కు తరలింపు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా బోథ్ పోలీస్ సబ్డివిజన్ పరిధిలోని బజార్హత్నూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ ఒకరు దుర్మరణం చెందిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

వివరాల్లోకి వెళ్తే

నవంబర్ 9, 2025 సాయంత్రం సుమారు 18:30 గంటలకు బజార్హత్నూర్ గ్రామానికి చెందిన చేవుల రత్నమాల (48 సం..) తన కుమారుడు చేవుల లక్ష్మణ్ (22 సం..) తో కలిసి వ్యవసాయ పనులు ముగించుకొని ఎద్దుల బండిపై గ్రామానికి వెళ్తుండగా, అదే సమయంలో నిందితుడు తరడపు ప్రదీప్ కుమార్ , తన వాహనం కారు నంబర్ 23BH5470G ను మద్యం మత్తులో అత్యంత నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ, బజార్హత్నూర్ గ్రామ శివారులో ఎద్దుల బండిని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బాధితురాలు చేవుల రత్నమాల గాయాలతో అక్కడికక్కడే మరణించగా,




కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దర్యాప్తు ద్వారా నిందితుడు మద్యం సేవించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపినట్లు నిర్ధారణ కావడంతో, బోథ్ పోలీసు సీఐ గురు స్వామి పర్యవేక్షణలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ు వాహనం నడిపే ముందు మద్యం సేవించడం తప్పించుకోవాలని, అలాంటి నిర్లక్ష్య చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు

మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయని క్లస్టర్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ నసీమా అన్నారు. మంగళవారం స్థానిక మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ, సహకారం, ప్రోత్సాహక%శీ%, ఆదాయం, ఇతర వివరాలను వివరించారు. ప్రతి సహకార సంఘంలో సుమారుగా 100 ఎకరాలలో పంట సాగు చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మిర్యాలగూడ డివిజన్లో 750 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుందని, మిర్యాలగూడ మండలంలో 142 ఎకరాలలో పంట సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఈ పంట కోసం అవసరమైన మొక్కలను ఎకరానికి 57 మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.

# దేశంలో విద్యారంగానికి బలమైన పునాదులు

వనపర్తి అమృత్ తెలంగాణ: భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరై మౌలానా చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని మౌలానా అజాద్ కు అర్పించారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే జాతీయ విద్యా దినోత్సవం (నవంబరు 11) నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ వినూత్న సంస్కరణల ద్వారా దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషిచేశారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం




వచ్చిన తరువాత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పని చేశారని గుర్తు చేశారు. విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ప్రజలందరికీ జాతీయ విద్యా దినోత్సవ, మైనారిటీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జల్, డిపిఆర్ఓ సీతారాం నాయక్, డీఈవో అబ్దుల్ ఘని, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుభీర్ లో తాళ సప్తమి వేడుకలు ప్రారంభం



కుభీర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుభీర్ విఠలేశ్వర్ ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పెంటజీ సభ్యుల ఆధ్వర్యములో విఠల్ రుక్మిణి దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి తాళ సప్తమి వేడుకలను గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ వేడుకలు వారం రోజుల పాటు కొనసాగి చివరి రోజున గ్రామస్తులు గ్రామాల్లో ఉన్న ప్రధాన విధుల గుండా శోభ యాత్రా నిర్వహించి సప్తమి వేడుకలు ముగింపు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పెంటజీ పుప్పులపీరాజీ సూది రాజన్న నాగలింగం నారా పరశు రాం బి. విఠల్ నగేష్, ఏశాల దత్తాత్రి మీర విజయ్ కుమార్ బాబు సంతోష్ ఆనంద్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# రైతుకు సకాలంలో డబ్బులు అందించాలి

వనపర్తి :అమృత్ తెలంగాణ: వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్రామం చేనేత కార్మికుల కాలనీలో ఐ.కే.పి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, మోజర్ల గ్రామంలోని వారాహి రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి రైస్ మిల్లు నుండి త్వరగా ట్రక్ షీట్ తెప్పించుకొని వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో ఏవిధంగా అప్లోడ్ చేస్తున్నారో పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మోజర్ల వారాహి రైస్ మిల్లు ను సందర్శించిన కలెక్టర్ రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోనే అన్ని ప్రమాణాలు పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని మిల్లుకు పంపిస్తున్నందున వెంటనే ధాన్యం దించుకొని ట్రక్ షీట్ వెంటనే కొనుగోలు



కేంద్రానికి పంపించాలని సూచించారు. ట్రక్ షీట్ త్వరగా పంపడం వల్ల రైతు అమ్మిన ధాన్యం వివరాలు త్వరగా ఆన్లైన్ లో అప్లోడ్ చేసి వెంటనే డబ్బులు రైతు ఖాతాలో జమ అయ్యే విధంగా సులువవుతుందన్నారు. ధాన్యం దించుకున్నాక వెంటనే ట్రక్ షీట్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అందేవిధంగా చూడాలని, అవసరం అనుకుంటే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసుకుని వాట్సాప్ ద్వారా పంపించాలని ఆదేశించారు. ధాన్యం మిల్లింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ మిల్లింగ్ ఆడించి త్వరగా ఎఫ్.సి. ఐ. కి అప్పగించాలని యజమానిని ఆదేశించారు. సాటెక్స్ పెట్టారా లేదా అని పరిశీలించారు. సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయక్, మండల వ్యవసాయ అధికారి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బంగారు పతకం సాధించిన సహస్రకు సన్మానం




ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ: ఈనెల 7వ తేదీ నుంచి నుంచి 9 వరకు నారాయణపేట జిల్లా కోస్గిలో జరిగిన అండర్ 17 పాఠశాల ఎస్ జి ఎఫ్ బాలికల విభాగంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించిన విషయం తెలిసిందే. ఇందులో జిల్లా కేంద్రంలోని రిసోనెన్స్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న నడిమెల సహస్ర రావు బంగారు పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రమోద్ రెడ్డి వ్యాయమ ఉపాధ్యాయులు వినోద్ పెంటన్న స్వర్ణలత తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన సహస్రను శాలువాతో పాటు ఘనంగా సత్కరించారు

# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్



కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప 'మసూద' సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత 'బలగం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ 'ఉస్తాద్' సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. బాలీవుడ్, హాలీవుడ్ కనెక్షన్! ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది.

# చిరు సాబ్.. ఏజ్ పెరుగుతుందా? తగ్గుతుందా?


బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఎన్నో అవార్డులు.. మరెన్నో ఘనతలు.. ఇంకెన్నో రివార్డులతో ఎప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించి మెప్పించారు. తన యాక్టింగ్, వేరే లెవెల్ డ్యాన్స్ తో ఒక బ్రాండ్ గా ఎదిగిన ఆయన.. ఇప్పటికీ కుర్ర హీరోలకు గట్టిపోటీనిస్తూ దూసుకుపోతున్నారు. ఆరు పదుల వయసులో కూడా ఇంకా కుర్రాడిలాగే కనిపిస్తుంటారు చిరు. ఎప్పటికప్పుడు ఫొటో షూట్స్ తో సందడి చేస్తుంటారు. తన యంగ్ లుక్స్ తో ఆకట్టుకునే చిరు లేటెస్ట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సింపుల్ అండ్ మోడ్రన్ డ్రెస్ వేసుకున్న ఆయన.. గార్డెన్ లో కిర్రాక్ పోజులు



ఇచ్చారు. బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. వయసు పెరుగుతుందో.. తగ్గుతుందో అర్థం కావడం లేదని అంటున్నారు. సింపుల్ సూపర్బ్ అని చెబుతున్నారు. యంగ్ జనరేషన్ కు ఆయన అన్ని విషయాల్లోనూ ఇన్స్పిరేషన్ అని అంటున్నారు. ఇక చిరు సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం విశ్వంభర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో బింబిసార ఫేమ్ వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. నిజానికి సంక్రాంతికి సినిమా రిలీజ్ కావాల్సి ఉన్నా పలు కారణాల వల్ల వాయిదా పడింది.

# స్టార్ హీరోయిన్ స్టన్నింగ్ లుక్ వైరల్ శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్

పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్ పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. తనకు 2024 తీపి చేదుగుళికల మిశ్రమం. మరోవైపు లక్షలాది మంది ఫాలోవర్స్ తో సోషల్ మీడియాల్లో టాప్ స్టార్ గా వెలిగిపోతోంది జాకీ. ఇంతకుముందు ప్రభాస్ సాహో లోను జాక్విలిన్ ప్రత్యేక గీతంలో నర్తించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అక్షయ్ కుమార్ హౌస్ ఫుల్ 5 చిత్రంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. ఇప్పుడు నటుడు సోనూసూద్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం ఫతేలో నటించింది. ఇది సోనూ, జాకీ ఇద్దరికీ కొత్త ఎత్తులకు తీసుకెళ్లే హై ఆక్టేన్ యాక్షన్ చిత్రం అని చెబుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ సోమవారం ఆవిష్కరించారు. ఇందులో జాక్వెలిన్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలలో జాక్విలిన్ ఎనర్జీ అందరి దృష్టిని ఆకర్షించింది. ట్రైలర్ లాంచ్‌లో మాట్లాడుతూ, జాక్వెలిన్ తన సహనటుడు, దర్శకుడు సోనూతో కలిసి పనిచేసిన అనుభవం గురించి వెల్లడించింది. కథ విన్నప్పుడే సోనూ కళ్లలో నాపై చాలా నమ్మకం కనిపించింది. దర్శకుడిగా అతడి అభిరుచిని చూశాను. అందుకే ఈ చిత్రం చేయాలని భావించాను అని జాక్వెలిన్ గుర్తుచేసుకుంది. చాలా ఫ్రెష్ గా ఉండే పాత్రలో నటించాను. ఈ సినిమా కథనం చాలా శక్తివంతంగా ఉ



ంటుందని కూడా జాకీ చెప్పింది. సోనూ సూద్‌తో కలిసి పని చేయడం అద్భుతమైన శక్తిని ఇచ్చిందని దర్శకుడిగా అతడు చక్కని పాత్రను పోషించాడని కూడా కితాబిచ్చింది. ఈ లెజెండ్ సోను దర్శకత్వంలో నటించడం చాలా భిన్నమైన అనుభవం. నాలో ఉన్న బెస్ట్ ని బయటకు తీసుకురావడానికి నిబద్ధతతో పని చేసాడని జాకీ ప్రశంసించింది.

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



# మేఘాశుక్లా హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com